www.aksharadarbar.com
శనివారం 21, సెప్టెంబర్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :195 | పేజీలు : 05 | వెల : 05

28న హైదరాబాద్‌కు రాష్ట్రపతి

- నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా స్నాతకోత్సవానికి హాజరు
- భారతీయ కళా మహోత్సవంలో పాల్గొననున్న ముర్ము..

05

ఢిల్లీ సీఎంగా అతిశీ ప్రమాణస్వీకారం

05

ప్రకంపనలు!

సర్కారు ధాన్యం మాయం!

- రైస్ మిల్లుల్లో సివిల్ సప్లై విజిలెన్స్ అండ్ ఫోర్స్ మెంట్ దాడులు
- ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరు రైస్ మిల్లుల్లో సర్కారు ధాన్యం లేదని వెల్లడి
- సుమారు రూ.45 కోట్లకుపైగా ధాన్యం కొరత ఉందని గుర్తింపు
- బాధ్యులైన ఆరు రైస్ మిల్లుల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు
- అరెస్టులకు రంగం సిద్ధం?
- దాడులు జరిగిన మిల్లుల సీజ్.. అక్రమార్కుల్లో కలవరం
- క్షేత్రస్థాయి అధికారుల తీరుపై ముసురుకున్న అనుమానాలు

రైస్ మిల్లుల్లో పౌర సరఫరాల శాఖ విజిలెన్స్ అండ్ ఫోర్స్ మెంట్ అధికారులు దాడులు ప్రకంపనలు సృష్టించాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రైస్ ఇండస్ట్రీని కుదిపేశాయి. అక్రమార్కులైన రైస్ మిల్లర్ల బండారాన్ని బయటపెట్టాయి. ప్రభుత్వం కేటాయించిన రూ.కోట్ల విలువైన ధాన్యం నిల్వలు మాయమైన విషయాన్ని వెలుగులోకి తెచ్చాయి. దీంతో ధాన్యం నిలువలు లేని రైస్ మిల్లుల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకునే దిశగా ప్రభుత్వం ముందుకు వెళుతుంది. ఈ క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆరు రైస్ మిల్లుల నిర్వాహకులపై అధికారులు క్రిమినల్ కేసులను నమోదు చేశారు. అంతేకాదు బాధ్యులైన ఈ ఆరు రైస్ మిల్లుల నిర్వాహకుల అరెస్టుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలతో ప్రభుత్వం తమకు

02

కేటాయించిన ధాన్యాన్ని మార్కెట్ కు తరలించిన ఇతర రైస్ మిల్లర్లలో కలవరం మొదలైంది. ఇదే సమయంలో తాజాగా దాడులు జరిగిన ఆరు రైస్ మిల్లుల నిర్వహకులు ఇంత పెద్ద మొత్తంలో సర్కారు తమకు కేటాయించిన ధాన్యాన్ని మార్కెట్ కు తరలిస్తుండగా క్షేత్రస్థాయిలోని అధికారులు ఏం చేశారనే ప్రశ్న సర్వత్రా చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో క్షేత్రస్థాయి అధికారుల సహకారంతోనే సదరు రైస్ మిల్లుల నిర్వాహకులు సర్కారు ధాన్యాన్ని మాయం చేశారా అనే అనుమానాలు కూడా ముసురుకున్నాయి. ముఖ్యంగా తాజా పరిణామాలతో ప్రస్తుతం సంబంధిత అధికారుల పనితీరుపై హాట్ టాపిక్ నడుస్తోంది.

– అక్షరదర్బార్, నిఘా విభాగం



పైసలిస్తేనే పని!

- పింఛన్ కావాలన్నా.. ఇంటి పర్మిషన్‌కైనా ముడుపులు ఇవ్వాల్సిందే..
- పరకాల, నడికూడ మండలాల్లో పంచాయతీ కార్యదర్శుల వసూళ్ల పర్వం
- సర్పంచ్ పదవీకాలం ముగియడం.. ఉన్నతాధికారుల అజమాయిషీ లేకపోవడంతో ఇష్టారాజ్యం..

04

గ్రామస్తులకు జవాబుదారీగా ఉంటూ పారదర్శకంగా పనిచేయాల్సిన పంచాయతీ కార్యదర్శులు పలువురు పైసలు ఇస్తే తప్ప పనిచేయడంలేదు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాల్సిందిపోయి అక్రమ వసూళ్లకు తెరలేపారు. పెన్షన్ మంజూరు చేయాలన్నా, ఇంటి నెంబర్ ఇవ్వాలన్నా, గృహ నిర్మాణాలకు అనుమతులు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు కావాలన్నా అడిగినంత ఇవ్వాల్సిందే. మ్యూటేషన్, పేరు మార్పిడి, ఆస్తి మార్పిడి కోసం ముక్కుపిండి వసూళ్లకు పాల్పడుతున్నారు. అంతేగాక ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు చేరవేడయంలోనూ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. జనవరి 31తో సర్పంచ్‌ల పదవీకాలం ముగియడం, గ్రామస్థాయిలో విచారణ అధికారిగా పంచాయతీ కార్యదర్శులు ఉండటంతో వారు ఆడిందే ఆట.. పాడిందే పాటగా గ్రామాల్లో పాలన సాగుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. – అక్షరదర్బార్, పరకాల

ప్రశ్నించిన ఉన్నతాధికారిపైనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

ఉన్నతాధికారి పేరిట డబ్బులు డిమాండ్

కాటారంలో.. కారోబార్ కార్యలీలలు..!!

05

పేరుకే కారోబార్.. చేసేటివి మాత్రం ఉన్నతాధికారి పేరిట విధులు. అత్యాశతో తన విధులు మర్చిపోయిన కారోబార్ తన ఉన్నతాధికారి పేరిట వేధింపులకు పాల్పడుతున్న ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. అసలు విషయానికొస్తే కాటారం మండల కేంద్రంలోని పక్క గ్రామంలో విధులు నిర్వర్తిస్తున్న ఓ కారోబార్ తనకొచ్చే జీతం చాలదనుకున్నాడో ఏమో ఉన్నతాధికారి పేరును వాడుకుంటూ డబ్బులు డిమాండ్ చేసిన ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. అంతేకాకుండా సదరు కారోబార్ బాధితులు లిఖిత పూర్వకంగా ఉన్నతస్థాయి అధికారులకు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది.

– అక్షర దర్బార్, కాటారం

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

- రైస్ మిల్లుల్లో సివిల్ సప్లయ్ విజిలెన్స్ అండ్ ఫోర్స్ మెంట్ దాడులు
- ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరు రైస్ మిల్లుల్లో సర్కారు ధాన్యం లేదని వెల్లడి
- సుమారు రూ.45 కోట్లకుపైగా ధాన్యం కొరత ఉందని గుర్తింపు
- బాధ్యులైన ఆరు రైస్ మిల్లుల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు
- అరెస్టులకు రంగం సిద్ధం?
- దాడులు జరిగిన మిల్లుల సీజ్.. అక్రమార్కుల్లో కలవరం
- క్షేత్రస్థాయి అధికారుల తీరుపై ముసురుకున్న అనుమానాలు

ప్రకంపనలు!

సర్కారు ధాన్యం మాయం!

అక్షరదర్బార్, నిఘా విభాగం

రైస్ మిల్లుల్లో పౌర సరఫరాల శాఖ విజిలెన్స్ అండ్ ఫోర్స్ మెంట్ అధికారులు దాడులు ప్రకంపనలు సృష్టించాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రైస్ ఇండస్ట్రీని కుదిపేశాయి. అక్రమార్కులైన రైస్ మిల్లర్ల బండారాన్ని బయటపెట్టాయి. ప్రభుత్వం కేటాయించిన రూ.కోట్ల విలువైన ధాన్యం నిల్వలు మాయమైన విషయాన్ని వెలుగులోకి తెచ్చాయి. దీంతో ధాన్యం నిలువలు లేని రైస్ మిల్లుల యజమానులపై చట్టపర మైన చర్యలు తీసుకునే దిశగా ప్రభుత్వం ముందుకు వెళుతుంది. ఈ క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆరు రైస్ మిల్లుల నిర్వాహకులపై అధికారులు క్రిమినల్ కేసులను నమోదు చేశారు. అంతేకాదు బాధ్యులైన ఈ ఆరు రైస్ మిల్లుల నిర్వాహకుల అరెస్టుకు రంగం సిద్ధమై నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలతో ప్రభుత్వం తమకు కేటాయించిన ధాన్యాన్ని మార్కెట్ కు తరలించిన ఇతర రైస్ మిల్లర్లలో కలవరం మొదలైంది. ఇదే సమయంలో తాజాగా దాడులు జరిగిన ఆరు రైస్ మిల్లుల నిర్వహ కులు ఇంత పెద్ద మొత్తంలో సర్కారు తమకు కేటాయిం చిన ధాన్యాన్ని మార్కెట్ కు తరలిస్తుండగా క్షేత్రస్థాయి లోని అధికారులు ఏం చేశారనే ప్రశ్న సర్వత్రా చర్చనీ యాంశమైంది. ఈ క్రమంలో క్షేత్రస్థాయి అధికారుల సహకారంతోనే సదరు రైస్ మిల్లుల నిర్వాహకులు సర్కారు ధాన్యాన్ని మాయం చేశారా అనే అనుమానాలు కూడా ముసురుకున్నాయి. ముఖ్యంగా తాజా పరిణామా లతో ప్రస్తుతం సంబంధిత అధికారుల పనితీరుపై హాట్ టాపిక్ నడుస్తుంది.

- మార్కెట్ లో అమ్మకం

కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కోసం ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్లలో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు కేటాయి స్తున్న విషయం తెలిసిందే. మిల్లింగ్ చేసి సీఎంఆర్ డెలివరీ చేయాల్సిన రైస్ మిల్లర్లలో కొందరు ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని మార్కెట్ కు తరలించి విక్ర యించడం ద్వారా క్యాష్ చేసుకున్నట్లు అధికారుల దాడులు జరిగిన సమయంలో వెలుగులోకి వస్తుంది. తాజాగా శుక్రవారం పౌరసరఫరాల శాఖ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు స్థానిక సివిల్ సప్లై అధికారులతో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరు రైస్ మిల్లుల్లో దాడులు జరపగా మిల్లర్ల అక్రమ భాగోతం మరోసారి బయటపడింది. మహబూబా జిల్లాలో మరిపెడ మండలం ఎల్లంపేట శివారులోని మాజీ మంత్రి రెడ్యానాయక్ తనయుడైన తనయుడికి చెందిన రైస్ మిల్లులో జరిగిన దాడుల్లో సుమారు రూ.6.50 కోట్ల విలువచేసే సర్కారు ధాన్యం మాయమై నట్లు తేలింది. వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని శ్రీ లక్ష్మీ గణపతి ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో రూ.11.21 కోట్లు, సంగెం మండలం కాపుల కనపర్తి గ్రామంలోని సతీష్ ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో రూ.9.64 కోట్లు, శ్రీ సాయి ఇండస్ట్రీ రైస్ మిల్లులో రూ.6.31 కోట్ల విలువ చేసే ధాన్యం లేదని అధికారుల దాడుల్లో తేలింది. హనుమకొండ జిల్లాలో ఎల్కతుర్తి మండలంలోని పెంచికలపేట వద్ద ఉన్న శ్రీ బాలాజీ రైస్ మిల్లులో రూ.7.50 కోట్లు, ఐనవోలు మండలంలోని పున్నేలు క్రాస్ వద్ద ఉన్న నారాయణ రైస్ మిల్లులో రూ.4.48 కోట్ల ధాన్యం లేదని అధికారులు గుర్తించారు. ప్రభుత్వం నిర్ణయించిన పెనాల్టీతో లెక్కిస్తే ఈ ఆరు మిల్లుల్లో మాయమైన ఈ ధాన్యం విలువ దాదాపు రూ.60 కోట్లకు చేరనుందని తెలిసింది. మాయమైన ధాన్యాన్ని ఆయా రైస్ మిల్లు నిర్వాహకులు మార్కెట్ కు తరలించి అమ్మి సొమ్ము చేసుకున్నారనే నిర్ధారణకు అధికారులు వచ్చినట్లు తెలిసింది.

క్రిమినల్ కేసులు

సర్కారు కేటాయించిన ధాన్యం నిలువలు లేవని తేలిన ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరు రైస్ మిల్లుల నిర్వాహకులపై అధికారులు శనివారం క్రిమినల్ కేసుల నమోదు కోసం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎల్లంపేట రైస్ మిల్లుతో పాటు ఇల్లంద, కాపులకనపర్తిలోని రైస్ మిల్లుల నిర్వాహకులైన శ్రీనివాస్, సురేష్, సతీష్, పెంచికలపేటలోని బాలాజీ రైస్ మిల్ నిర్వాహకుడు రవీందర్ రెడ్డి, పున్నేలు క్రాస్ రోడ్లోని నారాయణ రైస్ మిల్ నిర్వాహకుడు చంద్రమౌళిపై పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేసే పనిలో ఉన్నట్లు తెలిసింది. కేసులు నమోదైన ఈ రైస్ మిల్లర్లను అరెస్ట్ చేయడానికి పోలీసులు సిద్ధమైనట్లు సమాచారం. సుదీర్ఘకాలం తర్వాత ప్రభుత్వం అనూహ్య రీతిలో రైస్ మిల్లులపై దాడులు జరపడం, సర్కారు కేటాయించిన ధాన్యం లేదని గుర్తించటం, బాధ్యులైన రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం సంచలనం కలిగించింది. ఇదే సమయంలో ప్రభుత్వ ధాన్యం లేని ఇతర రైస్ మిల్లులో కూడా దాడులు జరిగే అవకాశం ఉందనే ప్రచారంతో ఆక్రమార్కుల్లో గుబులు పుట్టింది. అంతేకాదు సర్కారు కేటాయించిన ధాన్యం నిలువలు లేని రైస్ మిల్లుల సమాచారం అధికారులకు అందుతున్నట్లు తెలిసింది.

ఐనవోలు మండలం పున్నేలు క్రాస్ రోడ్డులోని నారాయణ రైస్ మిల్లులో దాడులు జరిపిన అధికారులు

పంచాయతీ భూమిని అమ్మేసిన ఘనులు

- పంచాయతీ భవనం కోసం 1996లో స్థలం కొనుగోలు
- ఎస్సారెస్పీ పరిధిలో ఉందని కేసు వేసిన అధికారులు
- మధ్యలోనే ఆగిపోయిన భవన నిర్మాణం
- ఇదే అదనుగా భావించిన పాత యజమాని
- తాజాగా మరో వ్యక్తికి అమ్మకం
- మధ్యవర్తిత్వం వహించిన బీఆర్ఎస్ నేత, మాజీ సర్పంచ్

అక్షర దర్బార్, నర్సంపేట : వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని లెంకాలపల్లి గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం 1996లో గ్రామానికి చెందిన గుర్రపు పెద్ద మల్లయ్య, పొనుగోటి సాంబయ్యకు చెందిన సర్వే నెంబరు ఒకటిలోని మూడు గుంటల భూమిని అప్పటి సర్పంచ్ కోమండ్ల రంగయ్య కొనుగోలు చేసినట్లు గ్రామానికి చెందిన యువ నాయకుడు మామిళ్ల చిన్న ఐలయ్య తెలిపాడు. 1996లోనే రూ.2 లక్షల వ్యయంతో పంచాయతీ భవన నిర్మాణ పనులు చేపట్టారు. ఈ క్రమంలో భవనం సగం నిర్మాణం పూర్తవగా పంచాయతీ భవనం నిర్మిస్తున్న స్థలం కొంత ఎస్సారెస్పీ కాల్వ ఆధీనంలో ఉందని ఎస్సారెస్పీ ఏఈ, డీఈలు సర్పంచ్ రంగయ్య, కాంట్రాక్టర్ పిట్టల సంపత్ పై కేసు వేశారు. దీంతో భవన నిర్మాణ పనులు నిలిచిపోయాయి. కాగా, భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.34 వేలు విడుదల చేసినట్లు తెలిపారు. అట్టి భవన నిర్మాణం ఆగిపోయేసరికి భూమిని గ్రామ పంచాయతీలో అడిట్ చేసి వేరే అవసరాల కోసం వాడుకుందామని ఉంచగా ఇట్టి భూమిని గ్రామానికి చెందిన బత్తిని చేరాలు, బత్తిని రాజయ్య అను వ్యక్తులు బీఆర్ఎస్ పార్టీకి చెందిన లెంకాలపల్లి మాజీ సర్పంచి మధ్యవర్తిత్వం ద్వారా రూ.15 లక్షల విలువ చేసే భూమిని కేవలం రూ.లక్షా పదివేలకే పొనుగోటి రమణాచారి, పొనుగోటి సాంబయ్య నుండి కొనుగోలు చేశారు. గతంలోనే గ్రామపంచాయతీ భవనం కోసం అమ్మిన పొనుగోటి సాంబయ్య అదే భూమిని వేరే వ్యక్తులకు అమ్మడంతో గ్రామస్తులకు విషయం తెలిసింది. దీనిపై పంచాయతీ కార్యదర్శి పాక ప్రశాంత్ కి రాతపూర్వక ఫిర్యాదు చేశారు. రూ.15 లక్షల విలువైన గ్రామపంచాయతీ భూమిని కాపాడాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఫ్రీవిల్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడుగా కందుకూరి కృష్ణ

అక్షర దర్బార్, రేగొండ : మండల కేంద్ర ఫ్రీవిల్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులుగా కందుకూరి కృష్ణమాచారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం రేగొండ మండల కేంద్రంలో ఫ్రీవిల్ యూత్ ఆధ్వర్యంలో గత 17యేండ్లుగా ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఫ్రీవిల్ యూత్ అసోసియేషన్ నూతన కమిటీని పద్మశాలి సంఘం నాయకులు, గౌరవ అధ్యక్షులు నామాల రమేష్ ఆధ్వర్యంలో యువత ఎన్నుకున్నారు.కాగా ఫ్రీవిల్ యూత్ అద్యక్షుడిగా కందుకూరి కృష్ణా మాచారి ఏకగ్రీవంగా కమిటీ సభ్యుల మేరకు నియామకం జరిగినట్లు నామాల రమేష్ తెలిపారు.అలాగే ఉపాధ్యక్షులుగా సామల సాంబయ్య నియామకం కాగా నూతనంగా ఫ్రీవిల్ యూత్ అధ్యక్షుడిగా ఎన్నికైన కృష్ణమాచారి తనపై నమ్మకంతో యూత్ సభ్యులు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలుపుతూ తన వంతు సహాయం యూత్ క్లబ్ కు అందజేస్తానని ఆయన పేర్కొన్నారు.

ప్రజారోగ్యంపై పట్టింపేది?

- మరిగిన నూనెను మారువని హోటల్లు
- నాసిరకం సరుకులు వాడకం
- లోపించిన పరిశుభ్రత
- తనిఖీలు నిర్వహించని ఫుడ్ సేఫ్టీ అధికారులు

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మహాదేవపూర్ మండలంలో ప్రజా ఆరోగ్యం పై పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. మండలంలోని హోటల్లో నాసిరకం సరుకులను ఉపయోగిస్తూ మరిగిన నూనెను మార్చకుండా దానితోనే తినుబండారాలను తయారు చేస్తున్న హోటల్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బేకరీలు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. గత మూడు రోజుల క్రితం మహాదేవపూర్ మెయిన్ రోడ్ లో ఉన్న ఓ బేకరీలో ఓ వ్యక్తి దిల్ పసంద్ కొని తింటుండగా అందులో సైకిల్ చెర్ర వచ్చింది. ఇదేంటని ప్రశ్నించిన బాధితుడికి సదరు యజమాని సర్ది చెప్పి పంపించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అలాగే మండలంలో హోటల్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో మరిగిన ఆయిల్ ని మార్చకుండా అదే ఆయిల్ తో తినుబండారాలు చేసి పరిశుభ్రత పాటించకుండా ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.

కనిపించని ఫుడ్ సేఫ్టీ అధికారులు

జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉన్నారా అన్న ప్రశ్న తలెత్తుతోంది. మండలంలో ఇంతవరకు ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించిన దాఖలాలు కనబడటం లేదు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్ప ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడం గమనార్హం.

ఓ అధికారి నిర్వాకం

నీ మీద చాలా ఫిర్యాదులు వస్తున్నాయి బాబు అంటూ ఓ బేకరీకి మండలంలో విధులు నిర్వహిస్తున్న ఓ అధికారి వెళ్లి ప్రశ్నించి జాగ్రత్త అంటూ చెప్పి అతని వద్ద నుండి ఓ కేకు పట్టుకుపోయినట్లు సమాచారం.

శాంతిదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ప్రిన్సిపాల్

ప్రపంచ శాంతి మనకు ఆదర్శం కావాలి

బిట్స్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్

అక్షర దర్బార్, నర్సంపేట, ప్రపంచ శాంతి మనకు ఆదర్శం కావాలని, ఆధునిక సమాజంలో వ్యక్తుల మధ్య, దేశాల మధ్య విపరీతమైన యుద్ధాలు జరుగుతున్నాయని, ఈ యుద్ధాల వల్ల ప్రపంచ దేశాల అభివృద్ధి కుంటుపడుతుందని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని లక్నేపల్లి శివారు బాలాజీ టెక్నో స్కూల్లో ప్రపంచ శాంతి దినోత్సవ సందర్భంగా వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. మన విద్య, మన విజ్ఞానం ప్రపంచ శాంతికి తోడ్పడాలే కాని ప్రపంచ విధ్వంసానికి కారణం కావొద్దని సూచించారు. బుద్ధుడు, గాంధీ చూపిన శాంతి మార్గాన్ని అనుసరించాలని సూచించారు. సమావేశంలో ఏండీ రియాజుద్దీన్, రాజేష్, రామమూర్తి , క్రాంతి కుమార్, యాకూబ్ రెడ్డి, ప్రదీప్ పాల్గొన్నారు.

సీఐని సన్మానిస్తున్న నిర్వాహకులు

స్కిల్స్ నేర్చుకోండి... భవిష్యత్తును మార్చుకోండి

- భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్
- ఇంపాక్ట్ ఆధ్వర్యంలో ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు

అక్షర దర్బార్,భూపాలపల్లి: సమాజంలో ప్రతి ఒక్కరు స్కిల్స్ నేర్చుకుని వారి భవిష్యత్తును మార్చుకోవాలని భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో శని, ఆదివారాలు రెండు రోజుల పాటు ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ భూపాలపల్లి ఏరియా ఇంఛార్జి పెద్ది వృద్ధీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంపాక్ట్ శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఇంపాక్ట్ సేవలను సద్వినియోగం చేసుకుని యువత, నిరుద్యోగులు వారి జీవితాలను ఉన్నతంగా మలుచుకోవాలని కోరారు. శిక్షణ శిబిరానికి హాజరయ్యే వారు 9396782088 నెంబర్ కు ఫోన్ చేసి రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా తెలిపారు.

మెడికల్ కళాశాలను సందర్శించిన కలెక్టర్

అక్షర దర్బార్,భూపాలపల్లి: వైద్య కళాశాలలో మెరుగైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా అటానమి, మ్యూజియం, మొదటి, రెండవ సంవత్సరం లెక్చరర్స్ గ్యాలరి, హెచ్ ఆర్ రూములను పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో అధ్యాపకులు, రెండవ సంవత్సరం విద్యార్థుల కోసం రామప్ప కాలనీలో రెండు బ్లాకులను కేటాయించాలని, జిల్లా ఆసుపత్రి నుండి మెడికల్ కళాశాలకు ప్రయాణించడానికి రెండు బస్సులను ఏర్పాటు చేయాలని, మెడికల్ కళాశాల ఆవరణలో రెండు బోర్ వెల్స్ ఏర్పాటు చేయాలని, సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయాలని, వైద్య కళాశాలలో పొరుగుసేవల సిబ్బంది నియామకం కోసం అనుమతి ఇవ్వాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ శశికాంత, డాక్టర్ వందన ,డాక్టర్ రాజేశం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కళాశాలను సందర్శిస్తున్న కలెక్టర్

క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ

అక్షర దర్బార్, మల్హర్ : తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛత హీ సేవా పై క్విజ్ ప్రోగ్రాం నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి చెలుకల రాజు యాదవ్ శనివారం తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎంపీడీవో కె.శ్యామ్ సుందర్, ప్రిన్సిపాల్ ఎం.విజయదేవి బహుమతులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం.రవీందర్, విద్యార్థులు చాందిని, కీర్తి ,హర్షిత, అమూల్య, పుష్ప, చందన, అభినయ, అనుష, సాయిమౌళిక, కావ్య శ్రీ పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

పాఠశాల భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలి

అక్షర దర్బార్, పరకాల: .. పరకాల పట్టణంలో బాలికల ఉన్నత పాఠశాల భవనం మధ్యలోనే నిర్మాణం పనులు ఆగిపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ అన్నారు. పాఠశాలను శనివారం ఎస్ఎఫ్ఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి పాఠశాల భవనాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, జిల్లా కమిటీ సభ్యుడు హేమంత్, పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

అక్షర దర్బార్, నర్సంపేట: ప్రేమోన్మాది చేతిలో బలైన బాధిత కుటుంబానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అండగా నిలిచాడు. చెన్నారావుపేట మండలం 16 చింతల తండా గ్రామంలో రెండు నెలల క్రితం ప్రేమోన్మాది నాగరాజు దాడిలో తల్లిదండ్రులు బానోత్ శ్రీను, సుగుణ మృతి చెందారు. దీంతో అనాథలైన దీపిక, మదన్ కు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నాడు. సీఎం సహాయ నిధి నుంచి రూ.8 లక్షల చెక్కును శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

రోడ్లపై పంట ఉత్పత్తులు

ఆరబోస్తే కఠిన చర్యలు

దుగ్గొండి ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు

అక్షర దర్బార్, దుగ్గొండి : రైతులు తమ పంట ఉత్పత్తులను రోడ్లపై ఆరబోస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దుగ్గొండి ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శనివారం పీఏస్ ఆవరణలో జరిగిన సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలు మొక్కజొన్నలు, పెసర్లు, కందులు, వరి ధాన్యముతో పాటు వివిధ రకాల పంట దినుసులను రోడ్లపై ఆరబోయడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, బీటీరోడ్లు, సీసీ రోడ్లమీద ధాన్యం పోసినట్లయితే రైతుపై కేసు నమోదు చేసి

చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పైసలిస్తేనే పని !

- పింఛన్ కావాలన్నా.. ఇంటి పర్మిషన్‌కైనా ముడుపులు ఇవ్వాల్సిందే..
- పరకాల, నడికూడ మండలాల్లో పంచాయతీ కార్యదర్శుల వసూళ్ల పర్వం
- సర్పంచ్ పదవీకాలం ముగియడం.. ఉన్నతాధికారుల అజమాయిషీ లేకపోవడంతో ఇష్టారాజ్యం..

అక్షరదర్బార్, పరకాల: గ్రామస్తులకు జవాబుదారీగా ఉంటూ పారదర్శకంగా పనిచేయాల్సిన పంచాయతీ కార్యదర్శులు పలువురు పైసలు ఇస్తే తప్ప పనిచేయడం లేదు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాల్సింది పోయి అక్రమ వసూళ్లకు తెరలేపారు. పెన్షన్ మంజూరు చేయాలన్నా, ఇంటి నెంబర్ ఇవ్వాలన్నా, గృహ నిర్మాణాలకు అనుమతులు, జనన, మరణ ధృవీకరణ పత్రాలు కావాలన్నా అడిగినంత ఇవ్వాల్సిందే. మ్యూటేషన్, పేరు మార్పిడి, ఆస్తి మార్పిడి కోసం ముక్కుపిండి వసూళ్లకు పాల్పడుతున్నారు. అంతేగాక ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు చేరవేడయంలోనూ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. లేదంటే ఫైల్ ముందుకు కదలడంలేదు. పలు రకాల కారణాలు చూపి దరఖాస్తులను తిరస్కరిస్తూ దరఖాస్తుదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. జనవరి 31తో సర్పంచ్‌ల పదవీకాలం ముగియడం, గ్రామస్థాయిలో విచారణ అధికారిగా పంచాయతీ కార్యదర్శులు ఉండటంతో వారు ఆడిందే ఆట.. పాడిందే పాటగా గ్రామాల్లో పాలన సాగుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కార్యదర్శులా.. మజాకా..

పరకాల, నడికూడ మండలాల్లో గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు వసూళ్ల పర్వానికి తెరలేపారనే ఆరోపణలు వస్తున్నాయి. పరకాల మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఇంటి పర్మిషన్ కోసం బాధితుడి నుంచి పంచాయతీ కార్యదర్శి ముడుపలు పుచ్చుకున్నాడని బాధితులు ఆరోపిస్తున్నారు. మీసేవ కేంద్రంలో అప్లై చేసి రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సంప్రదించి స్థానిక పంచాయతీ కార్యదర్శిని కలిశారు. ఈమేరకు తన దగ్గర డబ్బులు తీసుకొని సంతకం పెట్టక పోవడంతో పంచాయతీ కార్యదర్శిని నిలదీస్తే ఇష్టం వచ్చినచోట చెప్పుకో అంటూ బెదిరిస్తున్నాడని వాపోతున్నారు. దీంతో బాధితుడు డీపీవో కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. సదరు పంచాయతీ కార్యదర్శిపై గతంలో కూడా వితంతువు పింఛన్ల మంజూరులో డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేగాక ఇంటి పర్మిషన్లు, పింఛన్ల మంజూరు, ఇంటి పన్నుల వసూళ్లలో అధిక మొత్తంలో వసూలు చేసి ఇంటి యజమానులకు తక్కువ రశీదులు ఇస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు స్పందించడంలేదని, వారికి కూడా ముడుపులు అందుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

పీఏసీఎస్ సెక్రెటరీ కోడెల రమేష్ సస్పెన్షన్

ధ్రువీకరించిన ఇన్చార్జ్ చైర్మన్ రాజేందర్ రెడ్డి

అక్షర దర్బార్, పరకాల: పరకాల పీఏసీఎస్ సెక్రటరీ కోడెల రమేష్ బాబును సస్పెండ్ చేసినట్లు ఇన్చార్జి చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి తెలిపారు. సెక్రెటరీ రమేష్ బాబు సస్పెండ్ అయిన చైర్మన్ తో కలిసి ఆర్థిక అవకతవకలకు పాల్పడినట్లు నిర్ధారించిన హనుమకొండ జిల్లా డిసిఓ నీరజ సెక్రటరీ రూ.1,73,550 సొంతానికి వాడినట్లు నిర్ధారించినట్లు తెలిపారు. శుక్రవారం ఇన్చార్జ్ చైర్మన్, 12 మంది డైరెక్టర్లతో సర్వసభ్య సమావేశం నిర్వహించి రమేష్ బాబును తొలగించినట్లు తెలిపారు. కాగా, పాలకవర్గం సెక్రెటరీని సస్పెండ్ చేయగా, మినిట్ బుక్ తో పాటు కార్యాలయానికి సంబంధించిన బీరువాలకు తాళం వేసుకొని వెళ్లడం కోసం మెరుపు..

తల్లిదండ్రులకు పాదపూజ

అక్షర దర్బార్,మహాదేవపూర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో శనివారం విద్యార్థుల తో వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు పాదపూజ చేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రాజయ్య, దేవేందర్ రెడ్డి, శ్రీలత, లచ్చయ్య, అనిల్ కుమార్, సుదయ్య, సమ్మయ్య, షాజహా బేగం పాల్గొన్నారు.

అప్పుల బాధతో చికెన్ వ్యాపారి ఆత్మహత్య

అక్షర దర్బార్,రేగొండ : మండల కేంద్రానికి చెందిన ఓ చికెన్ వ్యాపారి ఆర్థిక ఇబ్బందులతో వేములవాడలో ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల కథనం మేరకు.. మండల కేంద్రంలో చికెన్ వ్యాపారం చేసే కరుణాకర్ రెడ్డి ఇటీవల అప్పుల బాధకు గురై నెలరోజులపాటు పరారయ్యాడు. తర్వాత గ్రామానికి చేరుకొని అందరి అప్పులు ఇస్తానని నమ్మబలికాడు. కానీ ఇటీవల అప్పుల బాధకు గురై వారం రోజుల క్రితం మళ్లీ పరారయ్యాడు. సుమారు మూడు కోట్ల వరకు అప్పులు అయినట్లు సమాచారం. కాగా చివరికి వేములవాడలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య శ్రీదేవి, ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిసింది. భార్య ఫిర్యాదు మేరకు వేములవాడ పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం.

న్యూ విజన్ టెక్నో స్కూల్లో మాక్ ఎలక్షన్

ఓటు వేసేందుకు బారులు తీరిన విద్యార్థులు

అక్షర దర్బార్, దుగ్గొండి : దుగ్గొండి మండలం గిర్నిబావి న్యూ విజన్ టెక్నో స్కూల్లో శనివారం మాక్ ఎలక్షన్ నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఓటింగులో చురుగ్గా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చీఫ్ ఎలక్షన్ కమిషన్ గా పోరెడ్డి నరసింహారెడ్డి, ఎలక్షన్ కమిషనర్ గా ఎరుకల మైపాల్ రెడ్డి, అబ్జర్వర్ గా మోతే రాజు వ్యవహరించారు. కార్యక్రమంలో సుశాంత్, వర్షిణి, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ

అక్షర దర్బార్, మహాదేవపూర్: మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలల్లో శనివారం హెల్ప్ లైన్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. మండలంలో ఉన్న ప్రతి జిల్లా పరిషత్ పాఠశాలల్లో నోట్ బుక్స్ పంపిణీ చేయగ ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ, ప్రజా సేవకుడు గుడాల శ్రీనివాస్ తోపాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అక్షర స్కూల్లో ఘనంగా పీస్ డే వేడుకలు

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని అక్షర స్కూల్లో పీస్ డే వేడుకలను ఉపాధ్యాయుల విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రపంచశాంతి కోరుకునే విధంగా కళాకారుల ప్రదర్శించి పీస్ డే ఆకారంలో పిరమిడ్ నిర్వహించారు.

హెచ్ఎంఆర్డీ పాఠశాలలో..

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భిక్షపతి

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

అక్షర దర్బార్, సంగెం : కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా సంగెం మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పద్మశాలి మండల అధ్యక్షులు కందగట్ల నరహరి, గ్రామ అధ్యక్షుడు బిట్ల సత్యనారాయణతో కలిసి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలితరం ఉద్యమకారులు, మలిదశ పోరాటంలో రాజీపడకుండా హైదరాబాదు నడి ఒడ్డున జలదృశ్యంలోని తన సొంత భూమిని రాష్ట్ర సాధన కోసం తృణప్రాయంగా ఇచ్చిన యోదుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. కార్యక్రమంలో ఇప్పకాయల రమేష్ బాబు, విజయ ప్రకాష్ మనోహర్ పేరాల లక్ష్మీ నరసయ్య అందే కృష్ణమూర్తి, సంపత్, శ్రీనివాస్, రామకృష్ణ, లక్ష్మణ్, తిరుపతి, వేణు ప్రసాద్, భిక్షపతి, సత్యం, నల్ల రాజు, శివశంకర్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన మొలుగూరి

అక్షర దర్బార్, పరకాల : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా పరకాల పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పరకాల మండల పద్మశాలి సేవ సంఘం అధ్యక్షులు దాసరి బిక్షపతి, పరకాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు పొరండ్ల వేణు, రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దుబాసి వెంకటస్వామి, డా . మడికొండ శ్రీనివాస్,పాడి ప్రతాప్ రెడ్డి,చిన్నాల గోనాథ్, శ్రీశైలం గౌడ్, జాఫర్, రాయపర్తి గ్రామ మాజీ సర్పంచ్ కడారి సమ్మయ్య, పాశికంటి రమేష్,దార్న వేణు, బొమ్మకంటి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

పోపా ఆధ్వర్యంలో నివాళి..

పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహానికి పోపా నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మెండు రవీందర్, విగ్రహ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ రాజేశ్వర ప్రసాద్, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బాసని దయాకర్, పద్మశాలి ఆర్థిక సేవా సమితి అధ్యక్షుడు రాచర్ల అశోక్, ట్రస్టు బోర్డు కార్యదర్శి చిదురాల దేవేందర్, కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు పండ్లు పంపిణీ

అక్షర దర్బార్, భూపాలపల్లి: కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా హెచ్ఎంఆర్డీ పాఠశాలలో విద్యార్థులకు జిల్లా అధ్యక్షులు గోనే భాస్కర్ పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, నాయకులు భిక్షపతి, తౌటం ప్రభాకర్, కుసుమ కృష్ణమోహన్, కుసుమ సుధాకర్, దాసరి సుదర్శ న్, అడ్డగట్ల శ్రీధర్, షేర్ కుమారస్వామి, జల్లి రమేష్, శేఖర్ నాని, తౌటం అశోక్, తిరుపతి, రమేష్ పాల్గొన్నారు.

28న హైదరాబాద్ కు రాష్ట్రపతి రాక..

- నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా స్నాతకోత్సవానికి హాజరు
- భారతీయ కళా మహోత్సవంలో పాల్గొననున్న ముర్ము..
- అధికారులతో సీఎస్ శాంతికుమారి సమీక్ష..
- ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశం

అక్షరదర్బార్, హైదరాబాద్ : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 28న తెలంగాణలో ఒకరోజు పర్యటనకు వస్తున్నారు. ఆమె పర్యటన సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం అధికారులతో సమావేశమై సమీక్ష నిర్వహించారు. 28న ఉదయం నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా స్నాతకోత్సవాన్ని, సాయంత్రం రాష్ట్రపతి నిలయంలో జరిగే భారతీయ కళా మహోత్సవంలో రాష్ట్రపతి పాల్గొంటారని సీఎస్ వివరించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన నేపథ్యంలో అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్రపతి రాక ఏర్పాట్లపై శాఖల మధ్య సంపూర్ణ సమన్వయం ఉండేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను సీఎస్ ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం తగిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతలు, ట్రాఫిక్, బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను కోరారు. విమానాశ్రయం, రాష్ట్రపతి నిలయం, అన్ని వేదికల వద్ద తగినన్ని అగ్నిమాపక పరికరాలు ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాష్ట్రపతి కార్యాలయ అవసరాలకు అనుగుణంగా సహాయక సిబ్బందితో పాటు మహిళా వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలన్నారు. రాష్ట్రపతి ప్రయాణించే మార్గంలో రోడ్ల మరమ్మతులను కంటోన్మెంట్ బోర్డు, జీహెచ్ఎంసీ అధికారులతో చేపట్టాలని ఆర్ అండ్ బీ శాఖకు ఆదేశించారు. ఈ సమీక్షలో డీజీపీ జితేందర్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, డీజీ ఫైర్ సర్వీసెస్ నాగిరెడ్డి, గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కాటారంలో... కారోబార్ కార్యలీలలు!

- ఉన్నతాధికారి పేరిట డబ్బులు డిమాండ్
- ప్రశ్నించిన ఉన్నతాధికారిపైనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

అక్షర దర్బార్,కాటారం : పేరుకే కారోబార్..చేసేదివి మాత్రం ఉన్నతాధికారి పేరిట విధులు.అత్యాశతో తన విధులు మర్చిపోయిన కారోబార్ తన ఉన్నతాధికారి పేరిట వేధింపులకు పాల్పడుతున్న ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో ప్రస్తుతం హాట్ టాపిక్గా మారింది.అసలు విషయానికొస్తే కాటారం మండలకేంద్ర పక్క గ్రామంలో విధులు నిర్వర్తిస్తున్న ఓ కారోబార్ తనకొచ్చే జీతం చాలదనుకున్నాడో ఏమో ఉన్నతాధికారి పేరును వాడుకుంటూ డబ్బులు డిమాండ్ చేసిన ఆడియో రికార్డ్ సోషల్ మీడియాలో హల్చల్ సృష్టిస్తోంది.అంతేకాకుండా సదరు కారోబార్ బాధితులు లిఖిత పూర్వకంగా అధికారులకు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది.

నాలా కన్వర్షన్ పేరుతో డిమాండ్

వ్యవసాయ భూమిలో ఏదైనా నిర్మాణాలు చేపట్టాలంటే వ్యవసాయేతర భూమిగా నాలా కన్వర్షన్ చేయాల్సి ఉంటుంది. అయితే దీనికి గానూ తహసీల్దార్ కార్యాలయంలో అనుమతులు తీసుకోవాల్సింది ఉండగా దీన్ని ఆసరాగా చేసుకున్న సదరు కారోబార్ అంతా తానే చూసుకుంటానని కాకపోతే ఉన్నతాధికారులకు ఫీజు చెల్లించాల్సి ఉంటుందని బాధితులను నమ్మించసాగాడు.దీంతో నిజమని నమ్మిన బాధితులు కొంత వరకు డబ్బును ఇదివరకే ముట్టచెప్పగా మిగతా డబ్బులకై గత కొన్ని రోజులుగా కారోబార్ వేధిస్తున్నాడు.ఈ క్రమంలో విసిగి వేసారిన బాధితులు కాటారంలోని ఎంపీడీవో కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

ఉన్నతాధికారిపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు

తన విధుల పేరిట డబ్బులు డిమాండ్ చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాడనే నెపంతో సదరు కారోబార్పై ఉన్నతాధికారి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. కోపోద్రిక్తుడైనా ఉన్నతాధికారి నా పేరే వాడుకుంటూ అక్రమాలకు పాల్పడుతావా అంటూ కొంత మేర పరిధి దాటి ఆగ్రహించినట్లు తెలుస్తోంది.దీంతో ఇదే ఆసరాగా తీసుకున్న సదరు కారోబార్ తాను నిమ్నకులానికి చెందిన వ్యక్తినని కావాలనే నాపై ఉన్నాతాధికారి ఆగ్రహం వ్యక్తం చేశాడని కాటారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

సైబర్ కమాండో శిక్షణకు ప్రశాంత్ కుమార్

ప్రశాంత్ కుమార్ కు ఉత్తర్వులు అందజేస్తున్న సీపీ

అక్షరదర్బార్, హన్మకొండ: సైబర్ నేరాల నియంత్రణ కోసం ప్రధానమంత్రి ఆదేశాల మేరకు కేంద్ర హోం మంత్రిత్వశాఖ అధ్వర్యంలో నూతనంగా సైబర్ కమాండోల విభాగం ఏర్పాటుకు ప్రణాళికను రూపొందించారు. ఈ విభాగంలో సైబర్ కమాండోలుగా విధులు నిర్వహించేందుకు దేశవ్యాప్తంగా వున్న పోలీస్, పారా మిలటరీ విభాగంతోపాటు ఇతర భద్రతా దళాల అనుబంధ సంస్థల్లో నైపుణ్యం కలిగివున్న అధికారులను వివిధ రూపాల్లో పరీక్షలు నిర్వహించి ఎంపిక చేశారు. సైబర్ కమాండోలకు ఆరు నెలలపాటు తమిళనాడు తిరుచ్చిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో (ఐఐటీ) వీరికి సైబర్ నేరాల నియంత్రణ, సైబర్ నేరస్తులను గుర్తించడం, దర్యాప్తు, న్యాయవిచారణ మొదలైన అంశాలపై శిక్షణ అందజేయనున్నారు. ప్రతిష్టాత్మకైన ఈ శిక్షణ కార్యక్రమానికి రాష్ట్రం తరుపున వరంగల్ పోలీస్ కమిషనరేట్లో డిప్యూటీ ఏవోగా విధులు నిర్వహిస్తున్న ఏ ప్రశాంత్ కుమార్ ఎంపికయ్యారు. ఈసందర్బంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రశాంత్ కుమార్ ను అభినందిస్తూ, శిక్షణ తరగతుల ఎంపికకు సంబంధించిన ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ.. నైపుణ్యం కలిగి వున్న ఉద్యోగులు తమ విధుల్లో మరింత రాణించేందుకు అధికారులు ప్రోత్సహించడంతో పాటు ప్రోత్సహకాలు కూడా వుంటాయని తెలిపారు.

ఢిల్లీ సీఎంగా అతిశీ ప్రమాణస్వీకారం

అక్షరదర్బార్, ఢిల్లీ : ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా ఆప్ నేత అతిశీ ప్రమాణస్వీకారం చేశారు. శనివారం సాయంత్రం ఢిల్లీలోని రాజ్ నివాస్లో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా.. అతిశీ చేత ప్రమాణం చేయించారు. కాగా, అతిశీ ప్రస్తుతం ఆర్థిక, విద్య, పీడబ్ల్యూడీ, రెవెన్యూ సహా పలు కీలక శాఖలకు మంత్రిగా వ్యవహరిస్తున్నారు. అతిశీతోపాటు గోపాల్ రాయ్, కైలాశ్ గెహ్లాట్, సౌరభ్ భరద్వాజ్, ఇమ్రాన్ హుస్సేన్, ముకేశ్ అహ్లావత్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఇందులో ముకేశ్ అహ్లావత్ దళిత ఎమ్మెల్యే కాగా, తొలిసారి మంత్రిగా ప్రమాణం చేశారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, అతిశీ తల్లిదండ్రులు, ఆప్ ఎమ్మెల్యేలు, పలువురు మంత్రులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

- లారీని స్వాధీనం చేసుకున్న ఫారెస్టు అధికారులు

అక్షర దర్బార్,తొర్రూరు: అక్రమంగా తరలిస్తున్న కలపను అటవీశాఖ అధికారులు శనివారం మండల పరిధిలో పట్టుకున్నారు. మండలంలోని మడిపల్లి గ్రామ శివారులో అక్రమంగా తరలిస్తున్న మామిడి కలపను ఎఫ్ఆర్ఓ రేణుక ఆధ్వర్యంలో పట్టుకున్నారు. అక్రమ కలప తరలింపుపై విశ్వసనీయ సమాచారం మేరకు అటవీ శాఖ సిబ్బంది బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేపట్టారు. కేసముద్రం నుంచి వరంగల్ వైపుగా మామిడి కలపతో వెళ్తున్న డీసీఎం వాహనాన్ని వెంబడించి అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు. రూ.60 వేలు విలువచేసే 12 టన్నుల మామిడి దుంగలను స్వాధీనపరుచుకోని వాహనాన్ని సీజ్ చేశారు. డ్రైవర్ సుభాన్ పై కేసు నమోదు చేశారు. తనిఖీల్లో డిఆర్ఓ సక్రాం, బీట్ ఆఫీసర్ కొట్టం జనార్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆల్ ఇండియా కాటన్ కాన్ఫరెన్స్ కు హాజరు

కాన్ఫరెన్స్ కు హాజరైన కాటన్ అసోసియేషన్ సభ్యులు

అక్షరదర్బార్, హన్మకొండ : ఆల్ ఇండియా కాటన్ కాన్ఫరెన్స్ కు రాష్ట్రం నుండి తెలంగాణ కాటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కక్కిరాల రమేష్ హాజరయ్యారు. కాటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, మహారాష్ట్ర కాటన్ జిన్నర్స్ అసోసియేషన్ సంయుక్తంగా ఈనెల 20, 21 తేదీల్లో రెండు రోజులు ఔరంగాబాద్లో నిర్వహించిన సమావేశానికి దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ఎక్స్పోర్టర్స్, స్పిన్నింగ్ మిల్లర్స్ వ్యాపార ప్రతినిధులు హాజరయ్యారు. క్రాప్, కంజప్షన్, ఎక్స్పోర్ట్స్, ఇంపోర్ట్స్, రాబోవు కాటన్ సీజన్లో క్రాప్ అంచనా, పంట ఉత్పత్తులు, ఇంటర్నేషనల్ మార్కెట్ గురించి కూలంకషంగా చర్చించారు. క్రాప్ సర్వే 2024 పానెల్ డిస్కషన్లో రాష్ట్రం నుండి తెలంగాణ కాటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కక్కిరాల రమేష్ పాల్గొని రాష్ట్రంలోని క్రాప్ ప్రొడక్షన్ గురించి, రాబోవు కాటన్ సీసన్ గురించి ప్రతినిధులకు వివరించారు.

టీటీడీలో నైవేద్యాలకు విజయ డెయిరీ సిద్ధం

అక్షరదర్బార్, హైదరాబాద్ : తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) సమర్పించే నైవేద్యాల కోసం స్వచ్ఛమైన, నాణ్యమైన ఉత్పత్తులను సరఫరా చేయడానికి తెలంగాణ పశుసంవర్ధక శాఖకు చెందిన విజయ డెయిరీ సంస్థ సిద్ధంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శి సబ్యసాచి ఘోష్ తెలిపారు. ఈమేరకు ఆయన టీటీడీ కార్యనిర్వహణ అధికారి జె.శ్యామలరావుకు శనివారం లేఖ ద్వారా ప్రభుత్వ ప్రతిపాదనను తెలియజేశారు. దేశ వ్యాప్తంగా పాలు, పాల ఉత్పత్తుల రంగంలో తెలంగాణ విజయ డెయిరీ సంస్థ ప్రసిద్ధి చెందినది, వినియోగదారులకు విలువైన, నాణ్యమైన ఉత్పత్తులను సరఫరా చేసిన చరిత్ర కలిగి ఉందని లేఖలో పేర్కొన్నారు. విజయ డెయిరీ ఉత్పత్తులలో నాణ్యతను నిర్థారించడంతో పాటు, లక్షలాది మంది పాల రైతుల జీవనోపాధికి సంస్థ తోడ్పడుతుందని తెలిపారు. దేవస్థానానికి, భక్తులకు సేవ చేసే అవకాశం కల్పించాలని శ్యామలరావుకు రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు.